ఆదివారం
29 మార్చి 2026
సంపుటి: 03 సంచిక:1
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## భారత్‌కు రెండు ఎల్పీజీ నౌకలు

హోర్ముజ్ దాటిన ఒకటి బీడబ్ల్యూ ఈఎల్ఎం,
మరోటి బీడబ్ల్యూ టీవైఆర్
ఈ నౌకల్లో 90,000
మెట్రిక్ టన్నులకుపైగా ఎల్పీజీ గ్యాస్


2 లో

# సంక్షోభం నుంచి దేశాన్ని రక్షిస్తాం

యుద్ధ సవాళ్లను ఎదుర్కొంటాం
రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటాం
ప్రజలంతా ఐక్యతతో ఉండాలి
రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేయొద్దు




నోయిడా, మార్చి 28: పశ్చిమాసియా సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రైతులపై యుద్ధభారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సంక్షోభ సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధా ని వివరించారుఉత్తరప్రదేశ్ జేవార్‌లో పీపీపీ భాగస్వామ్యంతో రూ. 11,200 కోట్లతో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ పశ్చిమాసియాలోని పరిస్థితులను ప్రపంచమంతా గమనిస్తోందన్నారు. గత నెలరో జులుగా జరుగుతున్న భీకర పోరు కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్‌పై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారఅనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతిదేశం ఈ సంక్షోభాన్ని అధిగ మించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. సంక్షోభ సమయాలను ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని పిలుపుని చ్చారుప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వ విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగు ణంగానే ఉంటాయని స్పష్టంచేశారు3,900 మీటర్ల అతిపెద్ద రన్ వే..అత్యాధునిక సౌకర్యాలతో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం చేపట్టారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో 3,900 మీటర్ల పొడవైన విమానాశ్రయ రన్ వే అతిపెద్ద విమానా రాకపోకలకు వీలు కల్పిస్తుంది. 2.5 లక్షల మెట్రిక్ టన్నుల సరకు రవాణాకు మల్టీమోడల్ కార్గో హబ్ ఉంది. దీని విస్తరణ సామర్థ్యం 18 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుంది. యమునా ఎక్స్ ప్రెస్ వే వెంబడి వ్యూహాత్మకంగా ఈ ఏయిర్ పోర్ట్ ను నిర్మించారు. రోడ్డు, రైలు, మెట్రో, ప్రాంతీయ రవాణా నెట్ వర్క్ ల అనుసంధానంతో బహుళ రవాణా కేంద్రంగా విమానాశ్రయం నిలవనుంది.

## అమరావతి వద్ద' రాజధానిపై

# అసెంబ్లీలో తీర్మానం

2014 పునర్విభజన చట్టంలో సవరణ కోరుతూ కేంద్రానికి వినతి
వెంటనే అధికారులకు, కేంద్రానికి పంపిన స్పీకర్



అమరావతి : ఎపి రాజధాని 'అమరావతి వద్ద' అనే పదాన్ని పునర్విభజన చట్టంలో సెక్షన్ 5 సబ్ సెక్షన్ 2 వద్ద చేర్చాలని ఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దీన్ని ముఖ్యమంత్రి, శాసనసభాపక్ష నేత చంద్రబాబునాయుడు అసెంబ్లీలో శనివారం ఉదయం 11.11 గంటలకు ప్రవేశపెట్టారు. అలాగే అమరావతి అనగా ఎపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎపిసిఆర్‌డిఎ) చట్టం 2014 కింద నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయి అనే పదాలను కూడా తీర్మానంలో చేర్చారు. దీనిపై చర్చలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు కలిసి మొత్తం 23 మంది సుమారు ఐదుగంటలపాటు చర్చించారు. అనంతరం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించి, వెంటనే తీర్మానం కాపీని సిఎస్‌కు, కేంద్రానికి పంపించారపార్లమెంటులో బిల్లు ఆమోదించేలా కేంద్ర హోం శాఖకు, రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు అమరావతిని రాజధానిగా చట్టబద్దత కోరుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని శాసనసభ అధికారులు పంపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మొత్తం 23 మంది చర్చలో పాల్గొన్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారుఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా చేసిన తీర్మానమిది...ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అమరావతిలో శనివారం మార్చి 28, 2026న సమావేశమైంది. ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం–2014లోని సెక్షన్–5ని ఈ క్రింది విధంగా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది.ఎ. విభజన చట్టం సెక్షన్–5లోని సబ్ సెక్షన్–(2)లో 'అమరావతి వద్ద' అనే పదాన్ని చేర్చాలి. మరియు బి. 'మరియు అమరావతి, ఎపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎపి సిఆర్‌డిఎ) చట్టం–2014 కింద

వివరాలు2లో..

# వైసీపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు



-- రాజకీయ స్థిరత్వం ఉంటే పెట్టుబడులొస్తాయి
-- శాసనసభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

అమరావతి : రాష్ట్రంలో వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. శాసనసభలో శనివారం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై ఆయన మాట్లాడుతూ.. కూటమి నేతలంతా కలిసికట్టుగా, స్థిరంగా ఉంటే వైసిపికి అవకాశం రాదన్నారు. రాజకీయాల్లో స్థిరత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కూటమి నేతల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నా అభివృద్ధి, స్థిరత్వంలో రాజీపడకూడదన్నారు. రాజకీయ స్థిరత్వం ఉంటేనే పెట్టుబడులొస్తాయన్నారు. అనైక్యత, స్థిరత్వం లేకపోతే మాత్రం కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందని, ఈ పరిస్థితి తీసుకురాకూడదని అన్నారు. కూటమి నేతలకు డబ్బు అవసరం లేదని, తనకు సినిమాలు ఉన్నాయని, మిగతా వారికి ఇతర వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి నేరస్తులను ప్రోత్సహించకూడదన్నారు. భాషా ప్రయుక్త

వివరాలు2లో..

# పార్లమెంట్‌లో వాళ్లేం చేస్తారో!

## అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం మంత్రి లోకేష్



**అమరావతి :** ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణే తమ విధానం అని మంత్రి లోకేష్ అన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై శనివారం జరిగిన చర్చ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని అన్నారు. ఇక్కడి భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధానిని నిర్మించాలని చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక.. అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చిందని తెలిపారు. " హార్టీకల్చర్ ద్వారా సిఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. ఎన్నికల్లో 151 సీట్లు గెలిచాక.. రాజధానిపై ప్లేటు ఫిరాయించారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారు. ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా..? ఆయన ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారు. అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ

వివరాలు2లో..

# బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'



పశ్చిమ బెంగాల్ :అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ (ఏజీజ) ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగుడి కారిడార్ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆరోపించారుగతంలో అస్సాంలోనూ చొరబాటుదారులు

వివరాలు2లో..

# సీబీసీఐడీ విచారణ

బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు భయపడేది లేదు
మీ పైరవీలకు మంత్రి పొంగులేటి లొంగనందుకా?
అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 28 (విజయక్రాంతి): అక్రమ మైనింగ్‌పై రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో 2014 జూన్ 2 నుంచి ఇప్పటీ వరకు జరిగిన అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు చెందిన గాయత్రి గ్రానైట్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చెందిన స్వేతా గ్రానైట్, ఏపీ మాజీ ఎమ్మెల్యేకు సం బంధించి శిరీషజియే గ్రానైట్, మిడ్వెస్ట్ గ్రా నైట్‌తో పాటు సిరిసిల్ల ఇసుక మాఫియాపై కూడా విచారణ చేయిస్తామని సీఎం వెల్లడించారు. ల్లఅదే విధంగా సం తోశ్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావు, హరీష్‌రావు సోదరుడు మహేష్‌రావు ఇసుక అక్ర మాలపైన విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై పద్దుల సంద ర్భంగా మైనింగ్, ఇసుక అక్రమాలపై వాడివేడిగా చర్చ జరిగింది. మం త్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ మై నింగ్ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతుందని, అందుకు హౌజ్ కమి టీ వేసి విచారణ జరిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో సభలో మాట్లా డిన సీఎం రేవంత్ రెడ్డి.. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు గంగుల, వద్దిరాజు మైనింగ్‌లపై, జూన్ 2 నుంచి ఇప్పటివరకు ఇచ్చిన మైనింగ్ లీజులపై విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విచారణ నివేదికను వచ్చే అసెంబ్లీ సమావేశంలో సభముందు ఉంచుతామన్నారు. అక్రమ మైనింగ్‌కు హరీష్‌రావు , కేటీఆర్ నాయకత్వం వహించారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల బ్లాక్‌మెయిలింగ్‌కు భయపడేదిలేదని పేర్కొన్నారు.బీఆర్ఎస్ హయాంలోనే..బీఆర్ఎస్ పదేళ్ల కాలంలోనే ఇసుక, మై నింగ్ దోపిడి జరిగిందని, వేల కోట్ల రూపాయలను కొల్లగొట్టారని సీఎం మండిప డ్డారు. మైనింగ్ శాఖ తొలుత హరీశ్ రావు వద్ద ఉండేదని ఆయన అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నారని ఈ విషయంలో కొడుకు, అల్లుడి' మధ్య పంచాయతీ పడితే దీనికి పరిష్కారంగా కేసీఆర్ ఆ శాఖను అల్లుడి వద్ద నుంచి తీసేసి కొడుకు కేటీఆర్‌కు అప్పగించారని సీఎం తెలిపారు. వారి దోపిడీని నిలువరించి మైనింగ్, ఇసుకలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచామన్నారు. బీఆర్ఎస్ నేతలు తమకు లొంగని మంత్రులపై ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారునేరెళ్ల ఇసుక రవాణా, అలాగే 169 జీవో ద్వారా ఏపీకి చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే ను .. బీఆర్‌స్‌కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి బెదిరించి శీరిషజీయో గ్రానైట్‌ను అక్రమంగా రాయించుకునేన విషయం కూడా బయటికి వస్తుందని హెచ్చరించారు. ఈ సంస్థల అక్రమ మైనింగ్‌ను ఈడీ, విజిలెన్స్ విభాగాలు ఇప్పటికే గుర్తించాయన్నా రు. రాష్ట్ర ఖజానాకు గండికొట్టే ఏ చిన్న తప్పిద మైనా ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చ రించారు.రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు ప్రభుత్వమే నోటీసులు ఇచ్చి మైనింగ్ శాఖ ద్వారా జరిమానాలు వసూలుచేసిందన్నారు. తెలంగా ణలో రియల్

వివరాలు2లో..

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 మార్చి 2026

# భారత్‌కు రెండు ఎల్పీజీ నౌకలు

టెహ్రాన్/న్యూఢిల్లీ, మార్చి28: భారత్ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్‌ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హోర్ముజ్ జలసంధిని దాటాయి. శుక్రవారం దుబాయ్ రస్‌అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్‌ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హోర్ము జ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ రెండు నౌకలు సురక్షితంగా హోర్ముజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు శనివారం వెల్లడించాయి. ఈ నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్‌వస్తోంది. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌకగుజరాత్‌లోని వదినార్ పోర్టుకు శనివారం చేరుకుంది.

# సీబీసీఐడీ విచారణ

మొదటి పేజి తరువాయి

ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని ఆరోపిస్తున్న బీఆర్‌ఎస్.. ఇసుక ఆదాయం పెరిగిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇసుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 2024-4 లో రూ. 721 కోట్లు, 25-26లో రూ. 972 కోట్ల ఆదాయం వచ్చిందని, ఒక ఏడాదిలో 35 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. రియల్‌ఎస్టేట్ పడిపోతే ఇసుక అమ్మ కాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. సొంత చెల్లినే బయటికి పంపించాడు.. కేటీఆర్ ఆస్తి తగాదాల వల్ల తన సొంత చెల్లి కవితను ఇంట్లో నుంచి, పార్టీ నుంచి బయటకు పంపించారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బంధువులకు వ్యాపారాలు ఉంటే పొంగులేటికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. పొంగులేటిని బెదిరించి లొంగదీ సుకోవాలనే ప్రయత్నం దిక్కుమాలిన చర్య అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న సిఫారసులను, పైరవీలను మంత్రి ప్రోత్సహించలేదనే కక్షతో ఆయనపై బుదరజల్లు తున్నారని విమర్శించారుమంత్రులను బ్లాక్ మెయిల్ చేద్దామనుకుంటే ఇలాంటి పప్పులు ఉడకవన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడే క్రమంలో వెనక్కితగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అక్రమ మైనింగగ్ దోషులు ఎంతటివారైన శిక్ష అనుభవించాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు. ఇవన్ని సీబీ సీఐడీ విచారణ ద్వారా నిజాలు బయటకు తీసి ఒక్కొక్కరి సంగతి తేలుస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# పార్లమెంట్‌లో వాళ్లేం చేస్తారో!

మొదటి పేజి తరువాయి

జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. జగన్ రాకపోయి ఉంటే 50 శాతం వచ్చేవి. ఏపీకి ఇన్ని పెట్టుబడులు వస్తాయని జగన్ కూడా ఊహించలేదు. అందరూ గర్వపడేలా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌ను తీసుకొా సున్నాం." అని మంత్రి లోకేష్ అన్నారు.చెప్పాలి. అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలూ పోరాడారు. తప్పు చేశానని జగన్‌కు తెలుసు కాబట్టే.. పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరిపై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైసిపి హయాంలో చంద్రబాబుపై దాడి చేసేందుకూ యత్నించారు. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సిఎంలందరూ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం ఏపీని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ

## బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

మొదటి పేజి తరువాయి

ప్రవేశించేవారని.. భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడ చొరబాట్లు ఆగిపోయాయని అమిత్ షా అన్నారు. ప్రస్తుతం కేవలం బెంగాల్ నుంచే భారత్‌లోకి చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు ఇది ఆందోళనకరంగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్‌ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించట్లేదని ఆరోపించారు. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోకపోవడం వల్ల వారు నకిలీ పత్రాలతో బెంగాల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకి వస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవడానికి బదులుగా చొరబాటుదారుల ఓట్లు పోతాయనే భయంతో మమత 'సర్' ప్రక్రియపై, ఎన్నికల కమిషన్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్‌లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాట్లను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటామని..సరిహద్దు కంచె వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# సళేశ్వరం.. సాహసయాత్ర

నల్లమల్ల అటవీ :'లింగమయ్య' పూజరులు చెంచులొాదక్షిణ భారతంలో దట్టమైన అటవీ ప్రాంతం అంటే గుర్తు కు వచ్చేది నల్లమల్ల అటవీ ప్రాంతం. పక్షుల కిలకిల రాగా లు, సెలయేటి చప్పుళ్లు, ఆప్యాయంగా పలకరించే అడవి బిడ్డలు.. క్రూర మృగాలు.. నల్లమల అడవి పొదలో పదిలంగా ఉన్నాయిఅలాంటి అటవీ ప్రాంతంలో కొలువైన లింగమయ్య దర్శనం చేసుకోవాలంట మరో పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు లింగమయ్య దర్శనం˘శ్రీశైలం వెళ్లే దారిలో క్రూర మృగాలు సంచరించే ఆ ప్రాంతంలో కేవలం మూ డు రోజులు మాత్రమే దర్శనానికి అనుమతి ఉండటంతో లింగమయ్య దర్శనం కోసం కర్ణాటక, తమిళనాడు, ప్రాంతంలోని అమ్రాబాద్ అటవీ పరిధిలోని సలేశ్వరం లింగమయ్య దర్శనం కోసం క్యూ కడుతున్నారు.లింగమయ్య దైవ దర్శనం కోసం అక్కడి చెంచులే పూజారులుగా పూజలు అందిస్తున్నారు.

# వైసీపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రాలకు నాంది పలికిన ఆంధ్రప్రదేశ్ కన్నా భాష ప్రాతిపదికన మిగతా రాష్ట్రాలు ఆవిర్భవించి అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రానికి మాత్రం 73 ఏళ్లుగా వివిధ రూపాల్లో అన్యాయం జరిగిందన్నారు.మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తయినా 9, 10 షెడ్యూల్డ్‌లలో ఉన్న సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాజధాని అమరావతిలో రావడం వల్ల ఈ ప్రాంతంలో భూముల ధరల పెరుగుదల వల్ల ఎంతో మంది రైతులు, పేదలు లబ్ధిపొందారని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను అథోగతి పాల్జేసిన జగన్.. ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. జగన్‌కు రాజకీయాలు తప్ప అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాలు, ప్రజల ఆకాంక్షలు పట్టవన్నారు. తీర్మానాన్ని బలపరుస్తూ మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని అమరావతి ఎంపిక సమయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ సమర్థించారని, అధికారంలోకి రాగానే మాట మార్చారని తెలిపారు. అమరావతి ఎంపిక సమయంలో నవనగరాలు, 27 టౌన్‌షిప్‌లు ప్లాన్ చేశామని తెలిపారు. 2019లో జగన్ అధికారంలోకి రాగానే సిఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేశారని, మూడు రాజధానుల అంశాన్ని ముందుకు తెచ్చారని విమర్శించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. జగన్ పాలనలో పెట్టిన వేధింపులకు తుపాకీ దొరికితే కాల్చేయాలన్నంత కోపం వచ్చిందని వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు.. జగన్‌ను ఎన్నుకుని తప్పు చేశారని అన్నారు. ఆయన ప్రసంగం అనంతరం అచ్చెన్నాయుడు అనకూడని పదాలు అన్నారని, వాటిని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకరు రూలింగ్ ఇచ్చారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పెద్దయెత్తున విద్యా సంస్థలను ఇచ్చిందని పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానం ద్వారా తొలగిపోతుందని భావిస్తున్నామన్నారు. గత పాలకులు రైతులపై దాష్టీకానికి పాల్పడ్డారని ఆరోపించారు. అమరావతిని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ.. చట్టం చేయడం మంచిదేనని, అదే సమయంలో రైతులు పడుతున్న ఇబ్బందులపైనా దృష్టి సారించాలని అన్నారు. ఈ చర్చలో మంత్రులు, సభ్యులు సత్యకుమార్, వంగలపూడి అనిత, సవిత, కాలువ శ్రీనివాసులు, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్‌రాజు, రెడ్డప్పగారి మాధవరెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గల్లా మాధవి, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, నసీర్ అహ్మద్, గౌతు శిరీష, మిరియాల శిరీష తదితరులు మాట్లాడారు. తాను స్థానిక శాసనసభ్యుడునని, రెండు నిమిషాలు ఎక్కువ అవకాశం ఇవ్వాలని తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. సమయం అయిపోందని, అయినా మాట్లాడుతున్నారంటూ స్పీకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక సమయంలో మైకు కట్ చేశారు.

# అమరావతి వద్ద' రాజధానిపైఅసెంబ్లీలో తీర్మానం

మొదటి పేజి తరువాయి

నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కలిసి ఉంటాయి' అనే పదాలను సెక్షన్ 5 వివరణకు చేర్చాలి.తీర్మానంపై సిఎం చంద్రబాబు నాయుడు ముగింపు ఉపన్యాసం చేస్తూ పార్లమెంటులో ఈ చట్టం ఆమోదం పొందితే భవిష్యత్‌లో అమరావతిని ఎవ్వరూ కదలించలేరని తెలిపారు. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. రైతులు ఇచ్చింది భూములు కాదని, రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని చెప్పారు. స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందన్నారు. రాజధాని వల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలన్నారు. 2028 ఆగస్టు కల్లా అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. అప్పటికీ పూర్తి స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసిందన్నారు. రూ.11 వేల కోట్ల ఎడిబి రుణం, రూ.7300 కోట్ల వరకు నాబార్డు రుణంతో కలిపి మొత్తం రూ.56 వేల కోట్లతో రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. 2015లో ప్రధానితో శంకుస్థాపన చేయించినా, వైసిపి హయాంలో ఐదేళ్లు పనులు పూర్తిగా నిలిపివేయడం వల్ల 2025 మే 2వ తేదీన మరో సారి ప్రధానితో శంకుస్థాపన చేయించామన్నారు. ఒకే రాజధానికి రెండుసార్లు శంకుస్థాపనలు చేయాల్సి వచ్చిందన్నారు. ఆరేళ్ల తరువాత అమరావతి పనులు రీస్టార్ట్ చేశామన్నారు. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి రూపం తీసుకువస్తామన్నారు. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయన్నారు. రాజధాని అమరావతిపై వైసిపి బుద్ధి ఇంకా మారలేదన్నారు. అవే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారని ఎద్దేవా చేశారు. 'వీళ్లకు ఓ ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాం గాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని' సిఎం తెలిపారు. ఏపీకి ఒక్కటే రాజధాని అది అమరావతి మాత్రమేనని అదే శాశ్వతమని ఆయన తెలిపారు. అమరావతి రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదలదని భరోసా ఇచ్చారు. రాజధానిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆంధ్రప్రదేశ్ ఆత్మ, ఆమరావతి అందరిదీ అనేలా ఈ నగర నిర్మాణం చేస్తామని వివరించారు. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివద్ధికి చిరునామాలుగా మారాలన్నారు. భవిష్యత్ నగరం అమరావతి, బ్లూ, గ్రీన్ నగరంగా ఇది నిర్మితం అవుతుందన్నారు. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతామని ఒకే రాజధాని అభివద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తామని విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తతంగా అభివద్ధి అవుతాయన్నారు. అమరావతి అజేయం, అమరావతి అద్భుతం, అమరావతితోనే తెలుగు వైభవం వస్తుందన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పరీక్షలు ప్రారంభం



ప్రజాస్వామ్యం / విజయనగరం: జిల్లాలోని అక్రిడేటెడ్ జర్నలిస్టులకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశాలమేరకు స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో ఈ వైద్య పరీక్షలను నిర్వహించారు. మొదటిరోజు పరీక్షలకు 25 మంది జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన మొత్తం 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి, సుగర్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, 2డి ఎకో తదితర ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఐదుగురు వైద్య నిపుణులు వారికి తనిఖీలు చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి పి.గోవిందరాజులు, తిరుమల మెడికవర్ ఎం.డి డాక్టర్ తిరుమల ప్రసాద్, మెడికవర్ సెంటర్ హెడ్ పవన్ కుమార్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.



# మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### అధికారులకు కీలక ఆదేశాలు



ప్రజాస్వామ్యం/?కోమరాడ (దళాయిపేట), మార్చి 28:పార్వతీపురం మన్యం జిల్లా కోమరాడ మండలం దళాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మొక్కజొన్న పంట పొలాలను ఆయన స్వయంగా పరిశీలించి, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు.పంట పొలాల్లో మొక్కజొన్న మొక్కలు ఎండిపోయి, కంకులు ఆశించిన రీతిలో ఏర్పడకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. సాగులో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటలు పేలవంగా ఉండటానికి గల కారణాలను అధికారులతో చర్చించారు.?పంటకు సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు గానీ, రైతు సేవా కేంద్రం సహాయకులకు గానీ సమాచారం అందించారా అని కలెక్టర్ రైతులను ప్రశ్నించారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించిన బిల్లులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. దీనిపై రైతుల నుండి సరైన స్పందన లేకపోవడంతో, క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.?మొక్కజొన్న పంటలో కంకులు ఏర్పడక నష్టపోయిన రైతుల వివరాలను తక్షణమే సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమస్యపై స్పష్టతనిచ్చేందుకు ?మొక్కజొన్న విత్తన కంపెనీ ప్రతినిధులు, ?వ్యవసాయ శాస్త్రవేత్తలు, ?బాధిత రైతులు మరియు అధికారులు వీరందరితో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, తద్వారా రైతులకు జరిగిన నష్టంపై పూర్తి విచారణ జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ శ్రీమతి వైశాలి, జిల్లా వ్యవసాయ అధికారి శంకర్, ఏడిఏ ప్రసాద్, ఎంపీటీసీ వామనిమల, గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ రామ నవమి పర్వ దినం సందర్భముగా శుక్రవారం ఉదయం 10 గంకు శ్రీ సీతారామ కళ్యాణం అతి వైభవముగా జరిగినది. అనంతరం భక్తులకు ఆశీర్వచనం, తీర్థ, ప్రసాద వితరణ, అనంతరం అన్నదానం జరిగినది. ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, తాతాజీ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా భీమిలి తహసీల్దార్ పైలా రామారావు దంపతులు, హరినాధ్ రెడ్డి దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలరించిన హరికథా గానం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయనగరం వాస్తవ్యులు ఆదిభట్ల సూర్య నారాయణ భరద్వాజ శర్మ గానం చేసిన రుక్మిణీ కల్యాణం హరికథ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. భీమిలి సాంస్కృతిక వేదిక మరియు శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా భీమిలి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వెల్చేరు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రాచీన కళలను భవిష్యత్ తరాలకు చేరువ చేయాలనే సంకల్పంతో తమ సంస్థ చేపట్టిన ఈ హరికథా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ చైర్మన్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమానికి తమ ఆలయం వేదిక కావడం ఎంతో ఆనందకరమని అన్నారు. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడుతూ పూర్వం ప్రజలను ఉర్రూతలూగించిన కళలను నేటి కాలంలో ప్రోత్సహించడానికి భీమిలి సాంస్కృతిక వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. తదుపరి ఆదిభట్ల సూర్య నారాయణ భరద్వాజ శర్మ తన అద్భుత గానం మరియు చక్కని హావభావాలతో చేసిన హరికథా గానం ఆద్యంతం విచ్చేసిన భక్తులను కట్టి పడేసింది. చివరగా భీమిలి సాంస్కృతిక వేదిక గౌరవ అతిథి రామకృష్ణానంద మాట్లాడుతూ శ్రీరాముని కల్యాణం జరిగే పర్వదినాన రుక్మిణీ శ్రీకృష్ణుల కల్యాణాన్ని కళ్ళకు కట్టినట్టు గానం చేసిన హరికథకునికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కార్యక్రమ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం భీమిలి సాంస్కృతిక వేదిక మరియు శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో హరికథా బృందాన్ని ఘనంగా సత్కరించారు. విచ్చేసిన భక్తులకు శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ వారు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సాంస్కృతిక వేదిక కార్యదర్శి మునుకుట్ల కోటయ్య, పప్పు భరద్వాజ్, అడిదం కిషోర్, కాళ్ళ సన్నీ, ఐనాడ దుర్గాప్రసాద్, ఎస్ రమణ ప్రసాద్, పోలిపిల్లి శ్రీనివాసరావు, మునునూరి సూర్య శ్రీనివాస్, వి శ్రీనివాస్, ముమ్మిడిశెట్టి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి ఆలయంలో అయోధ్య రాముడి పట్టాభిషేకం



ప్రజాస్వామ్యం/ గజపతినగరం:గజపతినగరం దిగువ వీధిలో ఉన్న దేవాలయాల సముదా యంలో గల సీతారామస్వామి వారి ఆలయం లోపల తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు వేదుల భువనేశ్వర ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో, ఆలయ ప్రధాన అర్చకులు బృం దావనం వెంకట రాఘవాచార్యులు గారి ఆధ్వర్యంలో అర్చకులు చంద్ర మౌళి, ఎం.వి .ఎస్ .కే శర్మ ల మంత్రోచ్చారణల మధ్య శనివా రం నాడు అయోధ్య రాముడి పట్టాభిషేకం వేడుకగా జరి గింది . అయోధ్య రాముడి పట్టాభిషేకం మహోత్సవంలో ఉప్పల పాటి రమేష్ రాజు - రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. పట్టాభిషేకంలో పాల్గొన్న ఉప్పలపాటి రమేష్ రాజు మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మతత్పరుడు కాబట్టి ప్రతి గ్రామంలో ధర్మం నాలుగు పాదాలుగా నడవాలనే ఉద్దేశంతోనే గ్రా మాలలో సీతారాముల కళ్యాణం ఉత్సవం మరుచటి నాడు అయో ధ్య రాముడి పట్టాభిషేకం జరుపుతున్నారని అన్నారు . అదేవి ధంగా గజపతినగరం సీతారామస్వామి ఆలయంలో గడిచిన 12 సంవత్సరాల నుంచి శ్రీరామనవమి నాడు జరిగే సీతారాముల కల్యాణోత్సవం తర్వాత రోజు అయోధ్య రాముడి పట్టాభిషేకం జరపడం ఆనవాయితీగా వస్తుందని వేద పండితులు విలేకరులకు తెలియజేశారు .

## శ్రీరామ స్థూపంలో
# రామకోటి పుస్తకాల సమర్పణ



ప్రజాస్వామ్యం ,విజయనగరం ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం లో చైత్ర మాసం దశమి సందర్భంగా భక్తులు వ్రాసిన రామకోటి పుస్తకాలు శ్రీ వేంకటేశ్వర వేదవిజ్ఞాన పీఠం వేద విద్యార్థుల వేద పఠనం నడుమ 5,10,31,045 నా మాలు శ్రీరామ స్థూపం లో సమర్పించారు. ఇప్పటివరకు 47, 57,85, 585 నామాలు సమర్పిం చినట్లు గా నమోదు చేశా రు .ఈ ఉత్సవంలో ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగేశ్వర రావు, పద్మావతి దంపతులు, పద్మశ్రీ , చంద్రకళ పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే వేడుకలు




భీమునిపట్నం, స్థానిక ఎస్వీఎల్ఎంఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ జాయింట్ డైరెక్టర్ కాలేజీ ఎడ్యుకేషన్ జోన్ 1 మరియు 2 రాజమహేంద్రవరం వారు విచ్చేసి విద్యార్థులు విద్యా విధానంలో వస్తున్నటువంటి మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకొని తమ భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటారని హితవు పలికారు. విశిష్ట అతిథి కార్పొరేటర్ గాదు చిన్ని కుమారి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని దానికి ఈ కళాశాల తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేఖ వార్షిక నివేదికను సమర్పిస్తూ కళాశాలలో ఉన్న వసతులను, అభివృద్ధిని తెలియజేస్తూ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని అవి విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆటలు, సాంస్కృతి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ సన్మానించారు.

## మొక్కలు నాటే
# కార్యక్రమానికి శ్రీకారం .

....దివిస్,ఎన్ హెచ్ ఏఐ బృహత్తర కార్యక్రమం




భీమునిపట్నం ప్రజాస్వామ్యం మండలం చిప్పాడ దివిస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) సహకారం తోస్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం అవంతి కళాశాల చాలా రహదారి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో అవంతి కళాశాల నుండి పోలిపల్లి రహదారిలో మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలో దివిస్ లేబొరేటరీస్ సంస్థ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల ప్రక్కన మొక్కల పెంపకానికి సుమారు 9,500 మొక్కలను ఎన్ హెచ్ ఎ ఐ సిబ్బందికి అందజేశారు.3,50,900 విలువైన 9500 మొక్కలను ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) సంస్థకు దివిస్ యాజమాన్యం అందజేసిందని లెజెండ్ అధికారులు తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛమైన గాలి పరిసరాలు పచ్చదనం, ప్రజల ఆరోగ్యమే ఇవి సంస్థ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ మేనేజర్ వై. రవితేజ. ఐఎంటి మేనేజర్ పి రామస్వామి,నిర్వహణ మేనేజర్ టి. వర్మ లు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు.కాలుష్య నివారణకు రహదారుల ఇరువైపులా మొక్కలు నాటి తగు సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు.దివిస్ సంస్థ ఉష్ణోగ్రతల నియంత్రణకు సమాజ హితానికి సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటడం ఎంతో అభినందనీయమన్నారు . కార్యక్రమంలో రామస్వామి,దివిస్ సంస్థ ఉద్యోగులు, ఎన్ హెచ్ ఏఐ ప్రతినిధులు , సిబ్బంది వందమందికి పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులతో పాటు దివిస్ సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ ప్రతినిధులు ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



" విజయనగరం (ప్రజాస్వామ్యం) : వృద్ధులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వటం లో తీవ్రజా ప్యం చేస్తున్న అధికారి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జనజాగృతి సంస్థ ఉత్తరాంధ్రా కన్వీనర్ శీ రాపు శ్రీనివాసరావు బుధవారం స్థానిక ఎమ్మెల్యే పి. అదితి విజయలక్ష్మి గజపతి నిక్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం ఇచ్చానని పాత్రికేయు లతో చెప్పారు. ఈమే రకు అతను వినతిపత్రం నక లు ను అందజేశారు. మనజిల్లాలో 3,733మందివృద్ధులు వయసు నిర్ధారణ పత్రాలు అందక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. విజయనగరం ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండె శీ ట్ కు సంబంధిత వృద్దుల జాబితాను కవరింగ్ లెటర్ ను స్థానిక.డి. ఆర్. డి. ఎ. కా ర్యాలయం ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. సి. నెంబర్. 178/2022.ఎస్.ఏ. ను. 2023నవంబర్ 17వతేదీ న పంపారని నేటికీ రెండేళ్లు పైబడిన వృద్ధులకు జి. జి. హెచ్. సురింటెండె శీటు వయసు నిర్ధారణ పత్రాలు ఇచ్చే ప్రక్రియ ప్రారశీభించ లేద ని అన్నారు. వయసు నిర్ధారణ పత్రం ఇప్పించ మని కోరు తూ దాసన్న పేట, ప్రశాంత్ నగర్ కు చెందిన వృద్ధుడు కర్రి సూర్య నారాయణ జిల్లా కలెక్టర్ కర్యాలయంకు వచ్చి స్పందన ప్రో గ్రాంలో అర్జీ ఇచ్చాడు మూడేళు గడిచినా ఫలితం సూన్యం అతను అనారోగ్యం తో మరణించాడు అధికారుల నిర్లక్ష్యం కు సూర్య నారాయణ బలై పోయాడు. అధికారులు వయసు నిర్ధారణ పత్రాలు ఇచ్చేటప్పటికి 3,733మందిలో ఎంత మంది మరణిస్తారో అని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తశీ చేసారు. 3,733మందివృ ద్ధు ల్లో ఎంతమంది మరణించారో అన్న విషయమై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు తాను తేది.30.06.2025,,మరియు 2025,నవంబర్, 30,వతేదీ న.విజయనగరం జిల్లా కలెక్టర్ కర్యాలయం లో నిర్వహిశీ చిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రోగ్రాం లో అర్జీలు ఇచ్చానని చెప్పారు. అన్నిగ్రామ, వార్డు సచివాలయాల్లో వృద్దులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలని అర్హత వున్నవారికీ వృద్ధా ప్య పింఛన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు.లి తేది. 9.7.2026న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఉపముఖ్య మంత్రిపవన్ కళ్యాణ్ కు స్పీడ్ పోస్ట్ లో వినతిప త్రా లు పశీ పా నని శ్రీనివాసరావు చెప్పారు


# ఘనంగా తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వేడుకలు




హైదరాబాద్ ప్రజాస్వామ్యం మార్చి 28:సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని జర్నలిజం శాఖ విద్యార్థులచే రచించబడిన 'ప్రేమాక్షరి' కథలు, కవితలు పుస్తకాన్ని శనివారం రోజు ఎన్.టి.ఆర్. కళామందిరంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం పాత్రికేయులకు ఉండాల్సిన లక్షణాలని అభిప్రాయపడ్డారు. సామాజిక పరివర్తనలో కాలానుగుణంగా సాహిత్య సాంస్కృతిక, సంప్రదాయాలలో మార్పులు అనివార్యమని అన్నారు.జర్నలిజం శాఖ విద్యార్థుల రచనలను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాదికి పదిహేను వేల రూపాయలను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సీనియర్ సంపాదకులు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పాత్రికేయరంగంలోని ప్రతినిధులకు సామాజిక, రాజకీయ, ఆర్థికాంశాలతో పాటు సమాజంలోని కుటుంబ వ్యవస్థలపై కూడా లోతుగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆధునిక మాధ్యమాల ద్వారా సమాజం ప్రభావితమయ్యే రీతిలో సమాచారాన్ని అందజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు.అలాగే కార్యక్రమానికి ముందుగా జానపదశాఖ విద్యార్థులు ప్రదర్శించిన బోనాలు,లంబాడి నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావుతో పాటు జర్నలిజం శాఖాధిపతి ఆచార్య బిహెచ్. పద్మప్రియ, డా. వనజ, డా. షేక్ హసీనా, డా. షేక్ సమీర్, డా. వెంకటేశ్వర్లు, ప్రేమాక్షరి పుస్తక రచయితలు, సంపాదకులు కొండూరి కోటిబాబు, ఎస్.కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు ఏడాది పూర్తి

సంబరాలు ఘనంగా నిర్వహించాలి
ముఖ్యమంత్రితో వర్చువల్ విధానంలో ముఖాముఖి
జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 28: బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం ప్రారంభించిన సంవత్సరం పూ యిన సందర్భంగా ఈనెల 30న స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండ పంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని ఎంపీడీఓ తో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి ఎంపీడీఓలు ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో స్థానిక శాసన సభ్యులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలని అన్నారు. కార్యక్ర మం నిర్వహించే ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు తాగునీరు, కుర్చీలు, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాకు సంబందించి బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ముఖాముఖి చర్చించే అవకాశం ఉన్నందున ప్రతీ మండలంలోని ఎంపీడీఓలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఎంపీడీఓలు, సాలూరు పురపాలక సంఘ కమీషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిన్నిడి గ్రామం ఆదర్శప్రాయం..

లాభాదాయక పంటల దిశగా రైతులు మొగ్గు చూపాలి
గ్రామ యువత ఉపాధి కొరకు ప్రత్యేక చొరవ
గ్రామ ముస్తాబు' ఉత్సవంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి వెల్లడి



ప్రజాస్వామ్యం/కొమరాడ, మార్చి 28 : మండలంలోని గుమ్మడివలస పంచాయతీ పరిధిలో గల మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఐకమత్యంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న బిన్నిడి గ్రామస్తుల కృషి మరెన్నో గ్రామాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి కొనియాడారు. గ్రామంలో వినూత్నంగా నిర్వహించిన 'గ్రామ ముస్తాబు' ఉత్సవంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లకే పరిమితమయ్యే అలంకరణను, ఒక ఉత్సవంలా గ్రామమంతా నిర్వహించడం అభినందనీయమ అని అన్నారు. గత రెండు నెలలుగా గ్రామస్తులందరూ శ్రమించి, వీధులన్నీ శుభ్రం చేసుకుని, చెక్-లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పూర్తి చేయడం వల్ల బిన్నిడి నేడు సుందరంగా తీర్చిదిద్దబడిందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా రహిత గ్రామంగా బిన్నిడి అవతరించడం గర్వకారణమన్నారు. రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలు, భవిష్యత్తు ఆదాయం కోసం కొబ్బరి చెట్లు నాటడం గ్రామస్తుల దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. సహజసిద్ధమైన వెదురుతో కాంపౌండ్ వాల్స్ నిర్మించి గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారని,మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ, యువత భవిష్యత్తు కోసం పోటీ పరీక్షల పుస్తకాలతో కూడిన లైబ్రరీని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ లైబ్రరీ ద్వారా గ్రామం నుంచి ఎంతోమంది ఉన్నత ఉద్యోగస్థులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. గ్రామ యువత ఉపాధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ, మరియు అగ్నివీర్ వంటి ఉద్యోగాలకు దరఖాస్తు చేయించి, వారికి కావాల్సిన ఫిజికల్ మరియు రిటన్ టెస్ట్ శిక్షణను ప్రభుత్వం తరపున అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రధాన పంటైన జీడి మామిడి తోటలు కాలక్రమేణా దిగుబడి తగ్గిపోతున్నాయని, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో 'కటింగ్' మరియు 'రీజువనేషన్' (పునరుజ్జీవనం) చేయడం ద్వారా తిరిగి అధిక ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకటి రెండు ఏళ్లు దిగుబడి తగ్గినప్పటికీ, ఆ తర్వాత చెట్లు కొత్త శక్తితో మరిన్ని కాయలు కాస్తాయని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో రైతులకు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఈ గ్రామంలో సాయికిరణ్ అనే అసిస్టెంట్ అందుబాటులో ఉన్నారని, రైతులు తమ పొలాల్లో ఎలాంటి పంటలు వేయాలి, అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం ఎలా పొందాలి అనే విషయాలపై వారిని సంప్రదించి లబ్ధి పొందాలని కోరారు. అంతకుముందు గ్రామస్తుల సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వాయిద్యాలను స్వయంగా వాయించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, ఐటీడీఏ ఈఈ ఏ. మణిరాజ్, గ్రామ సర్పంచ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో మహిళా
# సాధికారతకు నూతన అధ్యాయం...

నేటి కూటమి పాలనలో శూన్యం



తగరపువలస ప్రజాస్వామ్యం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో "మహిళా పక్షపాతి" ప్రభుత్వం అంటే ఎలా ఉండాలో దేశానికే దిక్సూచిగా నిలిచి పాలన అందించారని భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ మహిళా అద్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలే లక్ష్యంగా నవరత్నాల ద్వారా సంక్షేమ విప్లవాన్ని ఆవిష్కరించారని తెలిపారు.నాడు–నేడు కార్యక్రమాలతో బడుల రూపురేఖలు మార్చడమే కాకుండా, తన అక్కచెల్లెమ్మల కోసం జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి వెలుగులు నింపాయని అన్నారుఅమ్మఒడి పథకం ద్వారా తన బిడ్డలను చదివించుకునే ప్రతి తల్లికి ఏటా రూ.15,000 అందిస్తూ, చదువుల తల్లికి జగన్ అండగా నిలిచారని దాదాపు 43 లక్షల మంది తల్లులకు ఈ పథకం భరోసానిచ్చిందని తెలిపారు చేయూత పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ. 75,000 ఆర్థిక సాయం అందిస్తూ, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దార నివైఎస్సార్ ఆసరా: పొదుపు సంఘాల మహిళలకు అప్పుల భారం తీరుస్తూ, గత ప్రభుత్వ బకాయిలను నాలుగు విడతల్లో నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేసి 'అక్క'లకు పెద్దన్నయ్యగా జగన్ నిలిచారనిసున్నా వడ్డీ పథకమహిళా సంఘాల మీద వడ్డీ భారం పడకుండా ప్రభుత్వం ఆ భారాన్ని మోసి, పొదుపు శక్తిని రెట్టింపు వైసిపి పాలనలోనే జరిగిందని అన్నారవైఎస్సార్ చేయూత ఒ కాపు నేస్తం పథకాలు ద్వారాకులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి మహిళకు ఆర్థిక భరోసా కల్పించారనిఆస్తిలో వాటా.. చట్టసభల్లో కోటాకేవలం పథకాలే కాకుండా, "జగనన్న ఇళ్ల పట్టాలు" మహిళల పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించి, కోట్లాది మంది మహిళలను ఇంటి యజమానులను చేశారని నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో 50 శాతం మహిళలకే కేటాయించి రాజ్యాధికారంలో వాటా కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారుమహాళల రక్షణ కోసం దిశ యాప్ లాంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, ప్రతి ఆడబిడ్డకు రక్షణ కవచంగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికారతకు కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ప్రభుత్వం నిలిచిందని ,కూటమి ప్రభుత్వ పాలనలో మహిళల ను కేవలం ఓటు బ్యాంకు లాగే చూసి మహిళల అభివృద్ధి అనే దానికి తూట్లు పొడిచారని,అన్నం పెట్టే జగనన్న కాదని సున్నం పెట్టే చంద్ర బాబు పవన్ కళ్యాణ్ లను నమ్మి మోసపోయామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రశాంతి పట్నాయక్ ఉద్ఘాటించారు.

## గాయపడ్డ సెక్యూరిటీ
# సూపర్ వైజర్ కు రవితేజ పరామర్శ



భీమునిపట్నం ప్రజాస్వామ్యం సింహాచలం కొండపైన దాడికి గురై చికిత్స పొందుతున్న సెక్యూరిటీ సూపర్ వైజర్ పిన్నింటి లక్ష్మణరావును టీడీపీ యువ నాయకుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ శనివారం పరామర్శించారు. అడవివరం గ్రామానికి చెందిన లక్ష్మణరావు కొండపైన విధుల్లో ఉండగా అదే సెక్యూరిటీ సంస్థలో పని చేస్తున్న కొందరు గార్డులు గురువారం దాడి చేసి గాయపరిచిన విషయం విదితమే. బెహరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు రవితేజ చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని గోపాలపట్నం సీఐ లంక సన్యాసినాయుడికి సూచించారు. దాడి చేసిన వారిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు. లక్ష్మణరావు కుటుంబానికి వైద్య ఖర్చులు భరించే ఆర్థిక శక్తి లేని కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందించాలని మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం కోరగా రవితేజ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 98 వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## స్వచ్ఛఆంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం పై అవగాహన




తగరపువలస, ప్రజాస్వామ్యం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా "జీరో వేస్ట్ ఇన్స్టట్యూషన్ " అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. శ్రీవాణి మాట్లాడుతూ కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తరగతి గదులను ఎప్పటికపుడు పరిశుభ్రం చేసుకోవాలని మరియు మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ తడి చెత్త, పొడి చెత్త, మెడికల్ వెస్టేజ్ , హానికర రసాయనాలు వేరు చేసి జీవీఎంసీ సిబ్బందికి అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఓ డాక్టర్ బి. స్వర్ణలత, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని చివరిగా స్వచ్ఛత ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించారు.

# అలాంటి ప్రచారం కూడా ఇష్టం లేదా?



బుట్టబొమ్మ పూజా హెగ్డే కెరీర్ విషయంలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకప్పుడు టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వెలిగిన భామ వరుసగా స్టార్ హీరోల సరసన నటించి టాప్ పొజిషన్‌కు చేరుకుంది. అయితే తెలుగు సినిమాలను కాదని బాలీవుడ్ వైపు దృష్టి సారించడం ఆమె కెరీర్‌కు కొంత ప్రతిబంధకంగా మారింది. అక్కడ ఆశించిన స్థాయిలో సక్సెస్ లభించకపోవడంతో మళ్ళీ ఇప్పుడు టాలీవుడ్‌లో పాగా వేయడానికి కొంత కాలంగా గట్టి ప్రయత్నాలే చేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పూజా హెగ్డేకు తమిళంలో వరుస అవకాశాలు వస్తున్నప్పటికీ తెలుగులో మాత్రం అవకాశాలు రావడం లేదఈ క్రమంలోనే విక్టరీ వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న -ఆదర్శ కుటుంబం - హౌస్ నెంబర్ 47- చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ చేసే అవకాశం తలుపు తట్టిందని తెలిసింది. కానీ ఈ ఛాన్స్ ను అమ్మడు సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. సాధారణంగా అవకాశాలు తక్కువగా ఉన్న సమయంలో ఏ చిన్న ఛాన్స్ వచ్చినా ఇండస్ట్రీలో నిలబడాలని భావిస్తారు. కానీ పూజ మాత్రం ఈ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించడం చర్చనీ యంశంగా మారింది. కనీసం ఐటం పాట అనే ప్రచారం కూడా నెట్టింట రావడం తనకు ఎంత మాత్రం ఇష్టం లేనట్లు వ్యవహరిస్తోందిటకేవలం ఒక పాటకే పరిమితం కావడం తన ఇమేజ్‌కు సరిపడదని పూజ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో అమ్మడు నటించిన -జిగిల్ రాణి- సాంగ్స్ పెద్ద హిట్ అయినప్పటికీ? సెకండ్ ఇన్నింగ్స్‌లో కేవలం హీరోయిన్‌గానే సత్తా చాటాలని పట్టుదలతో కనిపిస్తోంది. ఐటెం సాంగ్స్ చేయడం వల్ల స్పెషల్ సాంగ్ గర్ల్ అనే ముద్ర పడితే, భవి ష్యత్తులో మెయిన్ లీడ్ రోల్స్ రావడం కష్టమని పూజాహెగ్డే దీర్ఘకాలిక ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుప్రచారం జరుగుతోందిప్రస్తుతం పూజా హెగ్డే కోలీవుడ్‌లో కొన్ని సినిమాలు చేస్తోంది. దళపతి విజయ్ హీరోగా నటించిన -జన నాయగన్- లో నటించింది. ఈ సినిమా విజయం సాధిస్తే పూజకు అక్కడ మెరుగైన అవకాశాలు అందుకుంటుంది. -కాంచన 4-లోనూ నటిస్తోంది. అలాగే హిందీలోనే ఓ సినిమా చేస్తోంది.



# కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా!

ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ భామలు కియారా అద్వానీ, అనన్యా పాండేల మధ్య జరిగిన ఒక చిన్న సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇరువురు భామల నడుమ కోల్డ్ వార్ గురించి ఎక్కువగా వినిపిస్తుంటుంది. ఒకరితో ఒకరు సఖ్యంగా ఉండటం అనేది చాలా అరుదు. ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ భామలు కియారా అద్వానీ, అనన్యా పాండేల మధ్య జరిగిన ఒక చిన్న సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వేడుకకు సంబంధించిన ఒక వీడియో క్లిప్ నెట్టింట వైరల్ అవుతూ నెటిజన్ల మధ్య పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఈ ఈవెంట్‌లో కియారా అద్వానీ ధరించిన డ్రెస్.. దానికి అనన్యా స్పందించిన తీరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది.ఈ వేడుకలో కియారా అద్వానీ తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. తను ధరించిన చాక్లెట్ బ్రౌన్ లెదర్ కోర్సెట్ స్టైల్ బాడీసూట్ ఆ వేడుకకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన బోల్డ్ అండ్ స్టైలిష్ లుక్‌తో రెడ్ కార్పెట్‌పై నడుస్తూ అందరి కళ్ళూ తనవైపే తిప్పుకునేలా చేసింది. ఈ అద్భుతమైన ఫ్యాషన్ ఛాయిస్ కారణంగానే ఈ 5వ ఎడిషన్ వేడుకలో -ఫ్యాషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్- అవార్డును కూడా సొంతం చేసుకుంది.అయితే ఈ అవార్డుల వేడుకలో కియారా..అనన్యా పాండే ఒకరినొకరు పలకరించుకుంటున్న సమయంలో జరిగిన ఒక చిన్న సంఘటన నెటిజనుల్లో విస్తృత చర్చకు దారితీసింది. కియారాతో మాట్లాడుతున్నప్పుడు అనన్యా ఆమె వైపు పదేపదే చూడటం.. ముఖ కవళికలు కొంచెం భిన్నంగా ఉండటంపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. అనన్యా పాండే, కియారా లుక్ చూసి అసౌకర్యానికి గురైందని .. ఆ అందాన్ని చూసి అసూయ పడిందని కొందరు సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.మరికొందరు నెటిజన్లు ఈ విషయాన్ని మరింత తీవ్రం చేస్తూ --మహిళల అసూయ ఇక్కడ పీక్స్‌కు చేరింది-- అనే క్యాప్షన్లతో ఈ వీడియోను షేర్ చేస్తున్నారు. అయితే ఇది కేవలం ఎడిటింగ్ మాయాజాలమని మరికొందరు వాదిస్తున్నారు. ఒక సాధారణ సంభాషణను స్లో మోషన్ క్లిప్స్‌గా మార్చడం వల్ల అనన్యా చూపులు అసూయగా కనిపిస్తున్నాయని నిజానికి ఈ భామ కేవలం తన తోటి నటి అద్భుతమైన స్టైల్‌ను చూసి ముగ్ధురాలై ఉండవచ్చని విశ్లేషిస్తున్నారు.ఏది ఏమైనా కానీ.. ఒక అవార్డుల వేడుకలో ఈ రేర్ మూవ్ మెంట్ ఇప్పుడు బాలీవుడ్ సర్కిల్స్‌లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆ రాత్రి కియారా అద్వానీ తన ఫ్యాషన్ పవర్‌ను నిరూపించుకోగా.. అనన్యా పాండే రియాక్షన్ మాత్రం వైరల్ వివాదాలకు కేంద్రబిందువు అయింది. సోషల్ మీడియాలో ఎన్ని భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమైనా.. ఈ వీడియో మాత్రం ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతూనే ఉంది. అనన్య పాండే కెరీర్ సరైన విజయాల్లేక నెమ్మదించిన సంగతి తెలిసిందే. కియరా అద్వాణీ పెళ్లి , బిడ్డను కన్న తర్వాత సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చింది. ఈ ఇద్దరూ కంబ్యాక్ కోసం ప్రయత్నాల్లో ఉన్నారు.



# కొత్త ప్రమోషన్ ఫార్ములా..మరి మనోళ్లు అనుసరిస్తారా?

కంటెంట్ ఉంటే కటౌట్ తో పనిలేదని ఇప్పటికే చాలా చిన్ని సినిమాల సక్సెస్ తో ప్రూవ్ అయింది. తెలుగు మార్కెట్ లో ఇతర భాషల చిత్రాలు భారీ వసూళ్ల సాధించిన చిత్రాలెన్నో ఉన్నాయి. నిజానికి వాటికి ఇక్కడ పెద్దగా ప్రచారం చేయలేదు. తెలివిగా ఎక్కువ థియేటర్లలో రిలీజ్ అయ్యేలా చూసుకున్నారు. బలమైన కంటెంట్ కావడంతో? ప్రేక్షకులకు కనెక్ట్ అయి భారీ వసూళ్లను సాధించాయి. ఇటీవలే రిలీజ్ అయిన -ధురంధర్ 2- పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పటికే సినిమా 1100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది.లాంగ్ రన్ లో బాక్సాఫీస్ వద్ద 2000 కోట్ల మార్క్ ను దాటి సరికొత్త రికార్డు సృష్టిస్తుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ విషయంలో ట్రేడ్ సైతం ఎంతో నమ్మకంగా ఉంది. దేశంలో అన్ని భాషల్లోనూ రిలీజ్ అయిన చిత్రం కాబట్టి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎలాంటి అంచనాలు లేకుండా సింగిల్ లాగ్వేంజ్లోనే -ధురంధర్- మొదటి భాగం 1400 కోట్లను కొల్లగొట్టింది. కాబట్టి పార్ట్ 2 సరికొత్త రికార్డు సృష్టించడం ఖాయమే. మరి ఈ సినిమాకు దర్శకుడు అదిత్య ధర్ ఎలాంటి ప్రచారం చేసాడు? అంటే ప్రచారం కోసం ఆయన కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు.భారీ ఈవెంట్లు నిర్వహించలేదు. తనటీమ్ ఇండియా అంతటా తిరిగి ప్రచారం చేయలేదు. మెట్రో పాలిటన్ సిటీస్ ను అసలే టార్గెట్ చేయలేదు. కేవలం సోషల్ మీడియాలో ప్రచారం తప్ప అంతకు మించి అదిత్య ధర్ అండ్ కో మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కూడా పెద్దగా ప్రచారానికి ఛాన్స్ ఇవ్వలేదు. కాన్సెప్ట్ పోస్టర్లు..సోషల్ మీడియాను తెలివిగా వినియోగించుకుని -ధురంధర్ 2- చిత్రాన్ని జనాల్లోకి తీసుకెళ్లారు. అందుకోసం పెద్దగా ఖర్చు కూడా అవ్వలేదు. ఆ రకంగా చూస్తే? ప్రచారంలో ఇదో కొత్త ఫార్ములాగా చెప్పొచ్చు.అదే తెలుగు నుంచి ఓ పాన్ ఇండియా సినిమా రిలీజ్ అవుతుందంటే? ప్రచారం ఏ రేంజ్ లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రచారం కోసమే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అవసరమైతే ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం పెద్ద పెద్ద సెట్లు వేస్తారు. ఇండియా అంతా ప్రచారం చేస్తారు. ఏ ఒక్క మీడియాను వదలిపెట్టరు. వీలైనంత వరకూ ఎన్ని మీడియా సంస్థలుంటే అన్నింటిని చుట్టేస్తారు. రిలీజ్ సమయం దగ్గర పడే కొద్ది ఈ తంతు పీక్స్ లో కనిపిస్తుంది. హీరోల దగ్గర నుంచి చిన్న చిన్న నటుల వరకూ అందరూ ప్రచారంలో పాల్గొనాల్సిందసినిమా తీయడం ఒక ఎత్తైతే? దాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి పెట్టే ఖర్చు మరో ఎత్తులా కనిపిస్తుంది. మరి రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ నీల్ లాంటి తెలుగు దర్శకుల నుంచి రిలీజ్ అయ్యే అప్ కమింగ్ సినిమాల విషయంలో ప్రచారం పాత పద్దతిలోనే ఉంటుందా? -ధురంధర్- తరహాలో వైబ్ తీసుకొచ్చి జనాల ముందుకు తమ కంటెంట్ ను తీసుకొస్తారా? అన్నది చూడాలి. -వారణాసి- పై అప్ డేట్ ఇచ్చినా ? ఇవ్వకపోయినా? సినిమా మాత్రం నిరంతరం వార్తల్లోనే ఉంటుంది. -వారణాసి- కాంబినేషన్ మీద ఉన్న నమ్మకమే ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతోంది.బన్నీ-అట్లీ సినిమా విషయంలోనూ ఇదే సన్నివేశం కనిపిస్తోంది. అలాగే -స్పిరిట్-, ఎన్టీఆర్ -ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ విషయంలోనూ బజ్ ఏమాత్రం తగ్గలేదు. మేకర్స్ అధికారికంగా ఏ విషయం చెప్పినా? చెప్పకపోయినా?ఏదో రూపంలో ఆ సినిమాలు నెట్టింట వైరల్ అవుతూనే ఉన్నాయి.

## 'బరి' గా వరుణ్ తేజ్

# మూవీ టైటిల్.. ఫ్యాన్స్ ఎగ్జైటెడ్!

ఎమెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన తదుపరి సినిమాను చాలా స్పెషల్ ప్రాజెక్ట్‌గా పట్టాలెక్కిస్తున్నారు. 'కమిటీ కుర్రోళు ్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యదు వంశీ దర్శకత్వంలో, వరుణ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో ఈ క్రేజీ మూవీ తెరకెక్కుతోంది. 'బరి' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా వాలీబాల్ క్రీడ నేపథ్యంలో సాగే రూరల్ స్పోర్ట్స్ డ్రామా. అథ్లెట్‌గా కనిపించేందుకు వరుణ్ తేజ్ మేకోవర్ అవుతుండటంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ విశేషాలు చూద్దాం .అన్నాచెల్లెళ్ల క్రేజీ కాంబినేషన్.. నిహారిక నిర్మాణంలో వరుణ్‌మెగా ఫ్యాన్స్‌కు ఇది నిజంగా ఒక తీపి కబురు. తొలిసారిగా తన సోదరి నిహారిక కొణిదెల నిర్మిస్తున్న సినిమాలో వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. పూజా కార్యక్రమాలతో ఈ రోజే ఈ సినిమాను అధికారికంగా ప్రారంభించారు. తన అన్నయ్యతో సినిమా చేయాలనే నిహారిక కల ఈ 'బరి' చిత్రంతో నెరవేరుతోంది. అన్నాచెల్లెళ్ల కాంబోలో వస్తున్న మొదటి సినిమా కావడంతో ఇండస్ట్రీలోనూ దీనిపై మంచి పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి.'బరి'లో వాలీబాల్ ప్లేయర్‌గా వరుణ్ తేజ్:ఈ సినిమా టైటిల్ 'బరి' కి తగ్గట్టుగానే ఇది ఒక పక్కా స్పోర్ట్స్ డ్రామా. పల్లెటూరి నేపథ్యంలో సాగే వాలీబాల్ ఆట చుట్టూ కథ తిరుగుతుంది. ఈ పాత్ర కోసం వరుణ్ తేజ్ తన బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మార్చుకోబోతున్నారు. ఒక ప్రొఫెషనల్ అథ్లెట్‌లా కనిపించడం కోసం ఆయన బరువు తగ్గి, ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకోనున్నారు. గతంలో బాక్సింగ్ నేపథ్యంలో 'గని'.సక్సెస్ ఫుల్ టీమ్‌తో యదు వంశీ మ్యాజిక్:'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో యూత్‌ను ఆకట్టుకున్న దర్శకుడు యదు వంశీ, ఈ సినిమాను కూడా అంతే నేచురల్‌గా ప్లాన్ చేస్తున్నారు. విశేషం ఏమిటంటే, ఆ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ మొత్తాన్ని ఈ 'బరి' కోసం కూడా తీసుకున్నారు. అనుదీప్ దేవ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. సినిమా థీమ్‌ను ప్రేక్షకులకు వివరించడానికి సుజీత్ 'బ్లడీ రోమియో' కోసం చేసినట్టుగానే, ఒక ప్రత్యేకమైన ౹ా× వీడియోను కూడా విడుదల చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉంది.సంక్రాంతి రేసులో మెగా ప్రిన్స్‌వరుణ్ తేజ్ ప్రస్తుతం తన మరో సినిమా 'కొరియన్ కనకరాజు' షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. అది విడుదలైన వెంటనే 'బరి' రెగ్యులర్ షూ టింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి, 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయా లని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. షూటింగ్ మొత్తం రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో జరగనుంది. హీరోయిన్ ఎవరనేది త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు. మెగా హీరో సంక్రాంతి బరిలోకి వస్తుండటంతో ఫ్యాన్స్ ఇప్పుడే సందడి మొదలు పెట్టారు.వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో వరుణ్ తేజ్ ఎప్పుడూ ముందుంటారు. ఈసారి పల్లెటూరి వాతావ రణంలో స్పోర్ట్స్ డ్రామాతో వస్తున్న ఆయన, 'బరి'లో గెలిచి బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ సక్సెస్ అందుకుంటారో చూడాలి!



# పట్టు పరికిణిలో ఆకట్టుకుంటున్న వైష్ణవి చైతన్య!



'బేబీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న తెలుగు అమ్మాయి వైష్ణవి చైతన్య, ఇప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ముఖ్యంగా పట్టు పరికిణి, లంగా ఓణి వంటి ట్రెడిషనల్ లుక్స్‌లో అచ్చమైన తెలుగు ఇంటి ఆడపిల్లలా కనిపిస్తూ అభిమానుల మనసు గెలుచుకుంటోంది. అటు మోడ్రన్ డ్రెస్సుల్లో మెరుస్తూనే, ఇటు సంప్రదాయ కట్టుబొట్టుతో తనదైన శైలిలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది ఈ బ్యూటీ. ఆమె అందం, అభినయం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ విశేషాలు చూద్దాం..సోషల్ మీడియాలో సెన్సేషన్.. ట్రెడిషనల్ లుక్ అదిరిందివైష్ణవి చైతన్య ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఆమె పట్టు పరికిణి ధరించి దిగిన ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. వెండితెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, ఇలాంటి సంప్రదాయ దుస్తుల్లో ఆమెను చూడటం తమకు ఎంతో ఇష్టమని ఫాలోయర్స్ కామెంట్స్ చేస్తున్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022